మహానేతకు ఘన నివాళి

- మహానేత అడుగుజాడలలో నడుద్దాం
- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



రెంటచింతలలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి

రెంటచింతల: మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడలలో నడుద్దామని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, రెంటచింతల-3 ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని రెంటచింతల-3 ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారి వద్ద నున్న మహానేత వైఎస్సార్ కాంశ్య విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అందజేసి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్సార్ ఆశయ సాధన కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాలలో వెలుగులు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైఎస్సార్ చూపిన బాటలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, పార్టీ నేతలు పేర్ల ముత్తయ్య, ఏరువ ప్రతాప్‌రెడ్డి, గాదె లూర్థుమర్రెడ్డి, కొమ్మారెడ్డి ప్రతాప్‌రెడ్డి, యాంపాటి రాజారెడ్డి, దేగల సామేలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని విజయపురిసౌత్ వైస్సార్‌సీపీ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ డ్యాం ముఖ ద్వారం వద్ద దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రామిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వైఎస్సార్ విశేష కృషి చేశారని అన్నారు. అనంతరం పులిహోర పంచటం జరిగింది. అలాగే గ్రామలలో దివంగత వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. బూడిద సైదులు, వస్తపురి రాములు, గంగవరపు కోటేశ్వరరావు, నూన్సవత్ రంగానాయక్, ఐనబోయిన శ్రీను, కారే మునలయ్య, బీర్నిడి రమేష్, బవిరి నాగరాజు, ఫణి, దుర్గ, కొప్పవరపు శ్రీను, లాకా వెంకట రమణ, వంకాయలపాటి రామదాసు, సంతవరపు మురళి, కె.అప్పలస్వామి, మల్లి శ్రీను, పూరి, భూలోక, నారి, ఇస్మాయిల్, సుమన్, గన్నెబోయిన శివ రంగయ్య, కటికల బాలకృష్ణ, వీరయ్య, అప్పారావు, సంతవరపు వెంకట్రావు, మేరి పాల్గొన్నారు.

మరువలేని మహనీయుడు వైఎస్సార్

మాచర్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద వర్గాలకు మేలు చేసే మహానాయకుడుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, అటువంటి మహనీయుడికి నివాళులర్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్, నాయకులు పిన్నెల్లి వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. సోమవారం మాచర్ల పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి శ్రీశైలం బోర్డు మెంబర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మేరాజోత్ హనుమంతు నాయక్, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తండ్రి, నాయకులు పిన్నెల్లి వెంకటేశ్వరరెడ్డి, మాచర్ల జెడ్పీటీసీ మండ్లి పెద మల్లుస్వామి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కామనబోయిన కోటయ్య, అబ్దుల్ జలీల్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు యరబోతుల శ్రీనివాసరావు, తాడి వెంకటేశ్వరరెడ్డి పలువురు నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేరాజోత్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం తపించిన మహనీయుడు వైఎస్సార్ అని అన్నారు. రింగురోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్, జిల్లా ఎస్టీ సంఘ నాయకులు రవినాయక్, చింతలతండా శ్రీను నాయక్, పలువురు గిరిజన సంఘ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు చందూగౌడ్, శంకర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అరుణాదేవి, అనిత, రామాంజనేయ రెడ్డి, జగన్‌మోహన్‌రావు, సంతోష్, శ్రీనివాసరావు, ఎంపీపీలు, మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్నెం అనంతరావమ్మ, నాయకులు గురవయ్య యాదవ్, వీరారెడ్డి, హనిమిరెడ్డి, కోటిరెడ్డి, రత్నరాజు, బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

గురజాల: మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మనాయుడు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య ప్రదాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, అంజిబాబు, యెనుముల సైదారెడ్డి, మన్నెం ప్రసాద్‌రావు, కనకం ఆదినారాయణదత్తు, ఎం.యశోద దుర్గా, షేక్ పీర్ అహ్మద్, బండి రవికుమార్, నారాయణపురం రవికుమార్, సాగర్‌బాబు, బి.బ్రహ్మం, దేవండ్ల నీలంరాజు పాల్గొన్నారు. అలాగే స్థానిక జీబీసీ కాలనీలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కర్రా చినకోటేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మండలంలోని గ్రామాలలో...

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు సోమవారం సాయంత్రం నిర్వహించారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కావూరి అంజిబాబు ఆధ్వర్యంలో, పులిపాడు గ్రామంలో ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, అంబాపురంలో రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ ఆనం నాగిరెడ్డి ఆధ్వర్యంలో, పల్లెగుంతలో షేక్ పీర్ అహ్మద్ ఆధ్వర్యంలో, నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో చర్లగుడిపాడు సర్పంచ్ బత్తుల ప్రసాద్, పోట్ల సత్యనారాయణ, పేరుపోగు సాగర్, ముక్కటం, పోటు సాంబయ్య, ఆనం నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, లింగారెడ్డి తదితరులున్నారు.

వైఎస్సార్ ఆశయాలు సాధించాలి

దాచేపల్లి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. తొలుత దాచేపల్లి ఇందిరాకాలనీ, రెడ్ల బజార్, లైబ్రరీ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణపురంలోని రెడ్ల బజార్, నడికుడి రైల్వేగేట్ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, నాయకులు సాంబయ్య, రమేష్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ఖాదర్‌బాషా, విజయ్ కుమార్, వెంకటేశ్వరరెడ్డి, తిరుపతిరెడ్డి, సైదారావు, సైసావలి, డాడీ, పుల్లారావు, నరసింహారావు, కరుణకర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మహనీయులను ప్రజలు ఎప్పటికీ మరచిపోరు

గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల: దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు ఇప్పటికి కొనసాగుతూ ఉండటంతో ప్రజలు మహానేతను ఎప్పటికీ మరిచిపోలేరని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండమోడు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పట్టణంలోని అంజిరెడ్డి హాస్పిటల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కక్ కట్ చేసి, పులిహోర, బజ్జీ పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాసు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పటికి ఆయన పేరు గుర్తు ఉండేలా ఉంటాయని కొనియాడారు. ఆయనను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా సంక్షేమ పథకాలు అందించారని, మరలా ముఖ్యమంత్రిగా గెలిచి ప్రజలకు మంచి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, దాదినబోయిన ఏడుకొండలు, కత్తెరపు వాసుదేవరెడ్డి, అజ్మీర శారద, ఇల్లూరి వెంకయ్య, మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంచి మనసున్న నేత వైఎస్సార్

కారెంపూడి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మండలంలో అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కారెంపూడి కోట బురుజు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎంపీటీసీ షేక్ ఆరీఫ్, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కిల్లా రాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల అభ్యున్నతికి డాక్టర్ వైఎస్సార్ పాలనలో అందించిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు అజరామరం అని ఎంపీటీసీ ఆరీఫ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడంతో వారు విద్యాపరంగా ఎదిగి ఉద్యోగాలు సాధించారన్నారు. మంచి మనసున్న నేత అని కొనియాడారు. పోతురాజు గుట్టలో బేడ బుడగ జంగాల మహిళలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో అభిమానులు, నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు.

రైతు పక్షపాతి వైఎస్సార్

మాచర్ల రూరల్: కరవు కాటకాలతో అల్లాడుతూ కేవలం వర్షాధార పంటలపైనే జీవనం సాగిస్తున్న మా ప్రాంతానికి అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి సాగు, తాగునీరు అందించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను మరువలేమని సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, పోతురెడ్డి కోటిరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి వారు మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో వైఎస్సార్ చేసిన అభివృద్ధిని మరువలేమని, తాగు, సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు అనేక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అందించి అన్నదాతకు అండగా నిలిచిన రైతు పక్షపాతి వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో పోతురెడ్డి మస్తాన్‌రెడ్డి, ఆరికట్ల పున్నారెడ్డి, ఓరుగంటి గోపిరెడ్డి, జయభారత్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకట నాగిరెడ్డి, హనిమిరెడ్డి, బాలిరెడ్డి, దశబంధపు కొండలు, శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

పిడుగురాళ్ల రూరల్‌లో...

పిడుగురాళ్ల రూరల్: ఆరోగ్యశ్రీ ఉంది అంటే కారణం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడు గ్రామంలో దివంగత వైఎస్సార్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా శివారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, ఎంపీటీసీ అన్నబోతుల గురవారెడ్డి, పల్నాడు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఇల్లూరి వెంకటరామిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు నంబూరి పుల్లారెడ్డి, గ్రామ కన్వీనర్ అబ్దుల్లా, జగన్, జేసీసీ కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి, పుల్లారెడ్డి, మద్దసాని రమణారెడ్డి, ముడేల శ్రీనవాస్‌రెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, గడ్డం వలి, పెంటు, మోజాల యోగయ్య, టి.వెంకటరామిరెడ్డి, నటరాజు, కోటా కిరణ్, కొత్తపల్లి వీరయ్య, మునలయ్య, యోహాన్, జక్రయ్య పాల్గొన్నారు.

మాచవరంలో...

మాచవరం: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాల్లో వైఎస్ చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన పాలనలో ప్రజా సంక్షేమాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. పలు చోట్ల కేక్‌లు కట్ చేశారు. పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రింగురోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద...



విజయపురిసౌత్‌లో...



గురజాల బ్రహ్మనాయుడు సెంటర్‌లో ...



కొత్తపల్లి గ్రామంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



రింగురోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద...



దుర్గిలో...

ప్రజల హృదయాలలో కొలువైన నేత వైఎస్సార్

దుర్గి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల హృదయాలలో కొలువై ఉన్నారని పలువురు నాయకులు కొనియాడారు. వైఎస్సార్ 75వ జయంతిని సోమవారం మండల కేంద్రమైన దుర్గితో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చింతా నరసింహారావు, సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వర్లు, మద్దికర ఆదిరెడ్డి, కటకం గోపాల్, శెట్టిపల్లి కోటేశ్వరరావు, జంగా కొండలు, తోట మూర్తి, తురక శ్రీను, చాట్ల రమేష్, షేక్ అమర్‌షా, దుద్దుకుంట్ల కృష్ణ, నరేష్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పశర్లపాడులో...



నడికుడి రైల్వేగేట్ వద్ద...



దాచేపల్లిలో...



పిడుగురాళ్ల రూరల్‌లో...



మాచవరంలో...

క్లుప్తంగా

తాళ్లపల్లిలో పారిశుద్ధ్య పనులు



మాచర్ల రూరల్: మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులను నివారించేందుకు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. సోమవారం మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సర్పంచ్ బ్రహ్మనాయుడు, కార్యదర్శి ఆవుల వెంకట్రామయ్యల నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు కాల్వల్లో చెత్తను తొలగించారు. అంటు రోగాల నివారణకు ప్రజలు వీధులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారానే అంటు వ్యాధులు నివారించవచ్చునని ప్రచారం చేశారు. నీటి కలుషితం వలన డయేరియా, మురికి కాలువలలో నీటి నిల్వ వలన డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవించే అవకాశముందని, వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని కోరారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎస్సీ కాలనీలో సోమవారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. మాదిగ ఉప కులాల వారికి రిజర్వేషన్ సాధించేందుకు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్ల కిందట ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు మాదిగ రిజర్వేషన్ సాధించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తున్నారన్నారు. మాదిగల ఆత్మగౌరవాన్ని హక్కులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందించిన ఏకైక సంఘం ఎమ్మార్పీఎస్ అన్నారు. మానవీయ కోణంలో ఉద్యమాలు చేసి సమాజ ప్రేమను చూరగొన్న వ్యక్తి మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామ పెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

బిగ్ హెల్ప్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు



మాచర్ల: పేద మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ కింద శిక్షణనిచ్చేందుకు టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ కార్యక్రమాన్ని బిగ్ హెల్ప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చైర్మన్ షేక్ చాంద్‌పాషా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్ బాబు ఆధ్వర్యంలో ఎంఈవో అల్లి సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో మహిళలను అన్ని రకాలుగా ఆదుకునేందుకు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు అభినందనీయమని అన్నారు. బిగ్ హెల్ప్ ప్రాజెక్టు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు చేశారన్నారు. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం షేక్ సకీనా, జూపల్లి గంగాధర్, రోటరీ క్లబ్ సభ్యులు పఠాన్ నాగూర్‌వలి, ఉపాధ్యాయులు బాల నాగమ్మ బాయి, ఎస్‌పీఎస్ నాగరాజు, గాలిబ్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జ్యోతి, పవన్‌లు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్‌ను వాడాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు



గురజాల: ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక కోర్టు భవనంలో సోమవారం హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ వాడితే ప్రమాదం జరిగినా మృత్యువాత నుంచి తప్పించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బండి వీరభద్రుడు, షేక్ జానీబాషా, కత్తి చలమరాజు, కలివెల ప్రభుదాసు తదితరులున్నారు.

పండ్లు, పూల తోటల పెంపకానికి ప్రోత్సాహం

కారెంపూడి: పండ్లు, పూల తోటల పెంపకం చేపట్టదలచిన రైతులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కారెంపూడి ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొక్కలు అందించడం దగ్గర నుంచి పంట కాలం పూర్తయ్యే వరకు పని దినాలు కల్పించడం ద్వారా చేయూత అందిస్తుందని పేర్కొన్నారు. మల్లె, గులాబి, మునగ తోటల సాగుతో పాటు వివిధ రకాల పండ్ల తోటలు పెంచుకునేందుకు ప్రోత్సాహం అందిస్తామని వివరించారు. వివరాలకు మండల పరిషత్ కార్యాలయంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ గీతాంజలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పిడుగురాళ్ల: డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ గీతాంజలి అన్నారు. పట్టణంలోని లెనిన్ నగర్, మారుతీనగర్ కాలనీలో గత ఐదు రోజులుగా అతిసార వ్యాధితో ప్రజలు బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ గీతాంజలి సోమవారం మారుతీనగర్, లెనిన్‌నగర్ కాలనీలను పరిశీలించారు. పలు గృహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మారిన వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా తాగునీరు కలుషితం అవుతుంది కనుక ప్రజలందరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. అలాగే పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు చేతుల శుభ్రత పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ అధికారులతో కలిసి సురక్షిత నీరు ప్రజలకు అందించాలని, శానిటేషన్ చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ రవితేజ, నస్రీన్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ అమరేశ్వరరెడ్డి, డాక్టర్ అనిల్, ఎంపీహెచ్ఈవో పట్టాభి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌కి దుర్గి ఎస్ఐ కోటయ్య

దుర్గి: స్థానిక పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎస్ కోటయ్యను జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు వీఆర్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు గ్రామంలో నాటు బాంబులు పేలిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం దర్యాప్తులో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున కోటయ్యను వీఆర్‌కు పంపారు. ఇన్‌చార్జి ఎస్ఐగా మాచర్ల రూరల్ ఎస్ఐ రాజశేఖర్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అందుబాటులో నాణ్యమైన ఇసుక

నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా టీడీపీ చూస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఒక ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకొనిరావటం అభినందనీయమన్నారు. ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట అని, పేదల సొంత ఇంటి కల నెరవేరనుందని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే సీఎం చంద్రబాబు ఇసుక విధానం అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేసారన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు



బహుమతులు అందజేస్తున్న హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షులు

పిడుగురాళ్ల: నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కేఎస్ఆర్ కళాశాలలో నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షుడు గరికపాటి శంకర్‌రావు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటి వలన జీవితాలు ఎలా నష్టపోతాయో విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తోపాటు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు

పిడుగురాళ్ల: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జూలకంటి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సోమవారం జానపాడు రోడ్డులోని సత్యసాయి మందిరంలో వేసవి కాలంలో బాల వికాస్ ప్రత్యేక శిక్షణ తరగతుల్లో భాగంగా ఆధ్యాత్మిక తరగతులకు విచ్చేసిన విద్యార్థులకు పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహా రాష్ట్ర మాజీ అధ్యక్షులు జూలకంటి శ్రీనివాసరావు, విద్యా శాఖ మాజీ రాష్ట్ర డైరెక్టర్ చింతా వెంకట రామారావు, కౌన్సిలర్లు శ్రీరంగ రజని, గర్నె నాగేశ్వరరావు, చీదేళ్ల రేవతి కృష్ణ ఉన్నారు.